జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

మంగళవారం, జూన్ 9, 2026 పేజీలు :4








## మాదకద్రవ్యాల నియంత్రణకు

# కఠిన చర్యలు

- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం
- మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సమన్వయం అవసరం
- యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



**నాగర్ కర్నూల్ జూన్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మరియు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో వారు పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## అధికారం కోసం

# కాంగ్రెస్ పనిచేయలేదు

- స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ నాయకుల పాత్ర శూన్యం
- ప్రతి ఓటు కీలకం.. బీఎల్‌ఏలు అప్రమత్తంగా పనిచేయాలి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



## పీఎం డీ డీ కే వై పథకం వార్షిక ప్రణాళికపై

# కలెక్టర్ సమీక్ష




**నారాయణపేట ప్రతినిధి జూన్ 08 (ప్రజా జ్యోతి)**

పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళికపై సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... సహజ మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం మరియు రైతుల ఆదాయాలు మరియు గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే పథకం ఉదేశ్యం అన్నారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ

# కాలం కలిసొచ్చేనా..

- వానాకాలం సాగుకు ఎల్‌నినో గండం
- ఆలస్యమైన రుతుపవనాలు
- సాధారణ వర్షపాతం కష్టమేనంటున్న శాస్త్రజ్ఞులు
- వరి సాగుకు అనుకూలించని పరిస్థితి





రోహిణి కార్తెలో దుక్కులు దున్ని మృగశిరకార్తెతో వ్యవసాయ పనులు ముమ్మరం చేస్తూ రైతన్నలు వానాకాలం సాగుకు సిద్ధమవుతారు. సోమవారం మృగశిర ప్రారంభమైంది. ఇప్పటికీ నైరుతి రుతుపవనాల జాడ లేదు. సాధారణంగా జూన్ 1న రుతుపవనాలు కేరళను తాకి వారంరోజుల్లోగా తెలంగాణలో విస్తరిస్తాయి. అదిగో వర్షం.. ఇదిగో వర్షం అనడమే కానీ ఇంకా రుతుపవనాలు తెలంగాణను తాకలేదు. ఎల్‌నినో రోజురోజుకు బలపడుతూ వేడిగాలులతో సముద్రాన్ని వేడెక్కిస్తున్నదని, ఈసారి రుతుపవనాల ప్రభావం తగ్గి సాధారణ వర్షపాతానికంటే తక్కువ వర్షం కురుస్తుందని శాస్త్రజ్ఞులు పదేపదే చెబుతున్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు

విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్యాశాఖలతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేసి అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాజంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకునేలా తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు యువతలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు.

ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో 16 గంజాయి మొక్కలు, 19 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి గాయత్రి తెలిపారు. అక్రమ గంజాయి సాగు, నిల్వలపై ఎక్సైజ్ శాఖ చేపట్టిన చర్యలను ఎస్పీ అభినందించారు.

ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు, విద్యాశాఖ, వైద్యశాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అధికారం కోసం కాంగ్రెస్ పనిచేయలేదు

వనపర్తి, జూన్ 8 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అధికారం కోసం పనిచేయలేదని, దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడేందుకే 1885లో ఆవిర్భవించిందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని ఆర్టీ గార్డెన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి, టీపీసీసీ బీఎల్‌వి వనపర్తి ఇన్‌చార్జి చత్రు రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎల్‌ఏల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కూడా పాల్గొన్నారు. భారతదేశంలో 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థులుగా కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ఉండేదని చిన్నారెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ నాయకుల పాత్ర శూన్యమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి నేతలపై ప్రజల్లో ఉన్న విశ్వాసం కారణంగా ఓటు బ్యాంకు ఏర్పడిందని, ప్రస్తుతం దానిని పార్టీ నాయకులు ప్రజలతో మమేకమై మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి ఓటు కీలకమని, బీఎల్‌ఏలు ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారని, భవిష్యత్తులో ఆయన ప్రధానమంత్రి కావడం ఖాయమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వనపర్తి టౌన్ అధ్యక్షుడు కదిరే రాములు యాదవ్‌తో పాటు వివిధ మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వట్టెం ఆర్ అండ్ ఆర్ కాలనీని పరిశీలించిన కమిషనర్

బిజినాపల్లి జూన్ 8

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని వట్టెం గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన పునరావాస మరియు పునర్నిర్మాణ (ఆర్ అండ్ ఆర్) కాలనీని అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు సోమవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కాలనీలో నిర్మించిన గృహాలు, అంతర్గత రహదారులు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కాలనీలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.



పునరావాసం పొందనున్న కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు నాణ్యతతో కూడినవిగా ఉండాలని కమిషనర్ సూచించారు. కాలనీలో కొనసాగుతున్న పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వాసితుల సంక్షేమం దృష్ట్యా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



పునరావాస కాలనీల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. కాలనీలో నివసించనున్న కుటుంబాలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పీఎం డీ డీ కే వై పథకం వార్షిక ప్రణాళికపై

# కలెక్టర్ సమీక్ష

తమ శాఖలకు సంబంధించిన వార్షిక ప్రణాళికను అమలు చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వార్షిక ప్రణాళిక అమలులో ఇన్నోవేటివ్ ఉండాలన్నారు. అంతకు ముందు ఆ పథకం నోడల్ అధికారి సాయిబాబా మాట్లాడుతూ..

దేశంలోని 100 జిల్లాలలో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలుగు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నే మూడు జిల్లాలు నాగర్ కర్నూల్, గద్వాల, నారాయణపేట ఎంపిక కావడం జరిగిందని ఆయన క్లుప్తంగా వివరించారు. గత జనవరి 3, 4, న జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/ పీఎండిడికేవై సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ నారాయణ పేట జిల్లాలో పర్యటించి పథకం అమలు తీరును పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ వెంకట్ రాములు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డిపివో సుధాకర్ రెడ్డి, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, నాబార్డు అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాలం కలిసొచ్చేనా..

– సన్నరకం వరికే డిమాండ్

ప్రభుత్వం వర్షభావ పరిస్థితులు నెలకొనే నేపథ్యంలో ప్రత్యామ్నాయ వానాకాలం సాగుకు ప్రణాళికలు రూపొందిస్తున్నది. పప్పు దినుసులు తదితర పంటలు సాగు చేయాలని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. జిల్లాలో 90 శాతం విస్తీర్ణంలో వరిని మాత్రమే సాగు చేసే జిల్లా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సన్న వరి రకాలను మాత్రమే సాగు చేయాలని, వాటిని మాత్రమే సేకరిస్తామని చెబుతోంది. రాష్ట్రంలో పౌరసరఫరాలశాఖ ద్వారా ఇచ్చే రేషన్ బియ్యమే కాకుండా పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో సన్న బియ్యం భోజనమే పెడుతుండడంతో సన్న వరి రకాలకు సహజంగానే డిమాండ్ ఏర్పడుతున్నది.

– నీటి లభ్యత ఎలా..

సన్న వరి రకాలు సాగు చేస్తే దీర్ఘకాలిక పంట కావడంతో నీరు ఎక్కువ అవసరమవుతుంది. వర్షాలే సరిగా పడవు అంటున్న నేపథ్యంలో ఈ వరి రకాలను సాగు చేస్తే ఎలా అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు సన్నవరి రకాలను చీడపీడలు ఎక్కువ ఆశించడం, క్రిమిసంహారక మందులకు ఎక్కువ డబ్బు వినియోగించాల్సి రావడం రైతులను ఇబ్బందులకు గురి చేస్తాయి. దీంతో జిల్లాకు చెందిన రైతులు ఎక్కువగా దొడ్డు రకాలనే సాగుచేస్తూ వస్తున్నారు. ప్రాజెక్టుల్లో నీరు పూర్తిగా అడుగంటి పోవడం, భూగర్భజలాలు 8.5 మీటర్ల నుంచి 13.5 మీటర్లకు పడిపోవడంతో బావుల కింద సాగు ప్రశ్నార్థకం కానున్నది.

### జిల్లా వైద్యశాఖ అధికారిగా డాక్టర్ కే కృష్ణ



నాగర్ కర్నూల్ జూన్ 8 ఇటీవల వైద్య మరియు ఆరోగ్య శాఖలో సాధారణ బదిలీల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె. కృష్ణ గారు నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా బదిలీ అయ్యారు. సోమవారము నాడు డాక్టర్ కె. కృష్ణ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తానని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంచడానికి తీవ్రమైన కృషి చేస్తానని తెలియజేశారు. ప్రోగ్రామ్ అధికారులు ఇతర సిబ్బంది సహకరించాలని కోరారు

# సమస్యల పరిష్కారాని గ్రామసభలు కీలకం

**-- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

**--- చందుబట్ల గ్రామభలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**

నాగర్ కర్నూల్ జూన్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని చందుబట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ,గ్రామ ప్రజలతో అధికారులు ముఖాముఖి సమావేశమై గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై నేరుగా వివరాలు సేకరించారు. అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, గ్రామసభలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేసే వేదిక గ్రామసభ అని అన్నారు. గ్రామ ప్రజలు తమ అవసరాలు, సమస్యలను గ్రామసభలో స్వేచ్ఛగా తెలియజేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధిదీపాలు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, గ్రామసభల ద్వారా తీసుకునే నిర్ణయాలు గ్రామ ప్రగతికి దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ,సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. ప్రస్తుతం యువతలో మాదకద్రవ్యాల వినియోగం




పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో యువత డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. యువత విద్య, ఉపాధి, క్రీడలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి తమ జీవితాలను ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.అదేవిధంగా సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ గ్రామసభలో ఆర్డిఓ సురేష్ బాబు, డీఎస్పీ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, ఎంపీడీవో చిన్నమ్మ, ఎంపీఓ రాజీవ్ ప్రసన్నకుమార్, సెక్రటరీ అన్వేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో... నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు**

నాగర్ కర్నూల్ జూన్ 8( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

భూ నిర్వాసితుల కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు స్పష్టం చేశారు. నాగర్ కర్నూలు జిల్లా బిజినాపల్లి మండలంలోని వట్టెం గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన పునరావాస మరి పునర్నిర్మాణ ఆర్ అండ్ ఆర్ కాలనీ నీ అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు సోమవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నిర్మించిన గృహాలు అంతర్గత రహదారులు తాగునీటి సౌకర్యం విద్యుత్ సరఫరా పారిశుద్ధ్య వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా కాలేజీలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పునరవాసం పొందుతున్న కుటుంబాలకు ప్రభుత్వం



కల్పిస్తున్న సౌకర్యాలు నాన్యతో కూడినవిగా ఉండాలని కమిషనర్ సూచించారు. కాలనీలో కొనసాగుతున్న పనులను వేగాంతం చేసి నిర్ణీత గడువులో ఒక పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్వాసితుల సంక్షేమం దృష్ట్యా అవసరమైన అన్ని మౌలిక సదుపాలను సమకూర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ఐక్యత లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ఇంజనీర్లు సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేటి ప్రజావాణికి 42 ఫిర్యాదులు

**ప్రజావాణి ఫిర్యాదులను సత్వారమే పరిష్కరించండి**

**- అదనపు కలెక్టర్ దేవసహాయం**

నాగర్ కర్నూల్ జూన్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆర్ డి ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి అదనపు కలెక్టర్ దేవసహాయం, ప్రజల నుంచి 42, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు దేవసహాయం,మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు తెలిపారు..ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బూత్ ఏజెంట్లు చురుకుగా వ్యవహరించాలి

**- పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం**

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



వనపర్తి, జూన్ 8 (ప్రజాజ్యోతి):

బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న ఓటరు నమోదు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తన స్వగృహంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎస్ఐఆర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో బూత్ ఏజెంట్లు క్రియాశీలకంగా పాల్గొనాలని సూచించారు. కీలకమైన ఈ సమయంలో పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లుగానే తెలంగాణలో కూడా ఓటరు జాబితాను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీజేపీ ప్రయత్నించే అవకాశం ఉందని ఆరోపించారు. వలస ఓటర్ల అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని గుర్తు చేశారు. జిల్లాలోని 316 బూత్‌లలో బూత్ ఏజెంట్లు ప్రతిరోజూ ఓటర్ల వడపోతలో పాల్గొనాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 25 వరకు జరిగే ఓటరు నమోదు, మార్పులు-చేర్పుల కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిబద్ధత కలిగిన కార్యకర్తలను చేర్చాలని, పార్టీ బలోపేతానికి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. బూత్ ఏజెంట్లు, సభ్యత్వ నమోదు బాధ్యులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టించి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల సంఘం నేతకు కాంగ్రెస్ ఘన సన్మానం

**- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసేవ కొనసాగించాలి : బుద్ధారం సుధాకర్ రెడ్డి**

మహబూబ్‌నగర్, జూన్ 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉద్యమకారుల సంఘం జిల్లా కో-కన్వీనర్ నాచ శ్రీనివాస్ యాదవ్ ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బుద్ధారం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్‌కు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాచ శ్రీనివాస్ యాదవ్ ఉద్యమకారుల సంఘం జిల్లా కో-కన్వీనర్‌గా ఎన్నిక కావడం ఆనందదాయకమన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన సేవలు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. సన్మానం అందుకున్న శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనను గుర్తించి సత్కరించిన జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తానని, ఉద్యమకారుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్, టంకర కృష్ణయ్య, 43వ డివిజన్ కార్పొరేటర్ శ్రీవాణి ప్రశాంత్, తిరుపతి నాయక్, పల్లె ఏసు, ఉద్యమకారుల సంఘం సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెద్దమారూర్ లో గ్రామసభ పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ శ్రీనివాస్

## -ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల పరిరక్షణకు పిలుపు

చిన్నంబావి, జూన్ 08 (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామపంచాయతీలో సోమవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, జల సంరక్షణ, ప్రజారోగ్య అంశాలపై గ్రామస్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామసభలో ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ ప్రజలకు వివరించారు. ఇంటి వద్దే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితుల మెరుగు దలకు గ్రామపంచాయతీ చేపట్టాల్సిన చర్యలపై చర్చించి, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామసభలో వివరించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నిల్వ నీరు లేకుండా చూసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై సూచనలు చేశారు. అలాగే "జల సంరక్షణ మన సంరక్షణ" కార్యక్రమంలో భాగంగా నీటి ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి నీటి బొట్టును ఆదా చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. భూగర్భ జలాల మట్టం పెంపొందించేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. నీటిని




వృథా చేయకుండా బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత లేకుండా చేయవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక గ్రామసభలో సర్పంచ్ కెతపాగ జయమ్మ, లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్, స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ కె. శ్రీనివాస్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రామన్ గౌడ్ , పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు , వార్డ్ సభ్యులు, భాగ్యలక్ష్మి ఆర్ లక్ష్మి,శారద, పురేందర్ నాయుడు, అన్నలదాసి పురేందర్ , అంగన్వాడి టీచర్లు బి. గోవిందమ్మ కే గోవిందమ్మ డాక్టర్ భాగ్యశ్రీ, పిడిఎమ్ఓ కె జయమ్మ ఏఎన్ఎం ఆశ వర్కర్లు శోభ రాణి కె మాధవి కే సుజాత మల్టీపర్పస్ వర్కర్లు రామకృష్ణ పద్మ రాజేశ్వరి బక్కన్న శ్రీనివాసులు కరోబార్ ప్రసాద్ ఎల్లయ్య మాజీ వార్డు నెంబర్ గడ్డం నరహరి మంగలి రాధాకృష్ణ మొలకలపల్లి కురుమయ్య కురుమయ్య ప్రవీణ్ కుమార్ ఎత్తo మహేష్ వాచర్ల కృష్ణయ్య చంద్రయ్య మెట్లు అంజలమ్మ సీతామాలక్ష్మి లోకేష్ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూదాన భూములను అన్యాక్రాంతం నుంచి కాపాడాలి

**- అన్యాక్రాంతమైన భూదాన భూములను పేదలకు అందించాలి**
**- సర్వోదయ మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి అవినాష్**

వనపర్తి, జూన్ 8 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా భూదాన భూములను అన్యాక్రాంతం నుంచి రక్షించి నిజమైన అర్హులైన పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని సర్వోదయ మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి అవినాష్ పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తిలో జిల్లా అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సర్వోదయ మండలి జిల్లా మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గాంధీజీ స్ఫూర్తితో ఆచార్య వినోబా భావే ప్రారంభించిన భూదాన ఉద్యమం ద్వారా దేశవ్యాప్తంగా 46 లక్షల ఎకరాల భూమిని సేకరించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2.40 లక్షల ఎకరాల భూదాన భూములు ఉండగా, తెలంగాణలో ప్రస్తుతం 1.76 లక్షల ఎకరాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో కొంతభూమిని పేదలకు పంపిణీ చేసినప్పటికీ, అనేక ప్రాంతాల్లో భూదాన భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు దానం చేసిన వారి వారసులే కొన్నిచోట్ల భూదాన భూములను తిరిగి ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. భూదాన ఉద్యమానికి ఆరంభమైన పోచంపల్లిలో రామచంద్రారెడ్డి 100 ఎకరాల భూమిని దానం చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్ పరిసరాల్లో కోట్ల రూపాయల విలువైన భూదాన భూములు ఆక్రమణలకు గురయ్యాయని అన్నారు. భూదాన యజ్ఞ బోర్డు పేరుతో కొందరు మోసాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో భూదాన భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేసే లక్ష్యంతో జిల్లా, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పోరాటాలు చేపట్టాలని సూచించారు. రక్తపు చుక్క కూడా చిందకుండా వినోబా భావే సేకరించిన




భూములు అన్యాక్రాంతం కావడం బాధాకరమన్నారు. వనపర్తి జిల్లాలో 4,450 ఎకరాల భూదాన భూములు ఉండగా, వాటిలో గణనీయమైన భాగం ఆక్రమణలకు గురైందని పేర్కొన్నారు. సర్వోదయం అంటే అందరి అభివృద్ధి, సంక్షేమం, సమాన అవకాశాలు కల్పించడమేనని చెప్పారు. జిల్లాలో భూదాన భూముల పరిరక్షణకు జిల్లా కమిటీ చొరవ తీసుకోవాలని, అవసరమైతే రాష్ట్ర, జాతీయ కమిటీల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ ట్రస్టు తెలంగాణ ఇన్‌చార్జి షేక్ హుస్సేన్, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిప్రసాద్, కళావతమ్మ, శ్రీదేవి, జయమ్మ, గోవిందమ్మ, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా రమేష్ ఎన్నిక

సర్వోదయ మండలి జిల్లా మహాసభల్లో జిల్లా అధ్యక్షుడిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాబర్ట్, ప్రతినిధిగా గోవిందమ్మ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా లింగన్న, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా శ్రీదేవి, కార్యదర్శిగా జయమ్మ, యువజన సంఘం అధ్యక్షుడిగా కె.మహేష్, కార్యదర్శిగా వంశీ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా శ్రీరామ్, కమలమ్మ, యూసఫ్, సత్యమ్మలను ఎంపిక చేశారు.

# ప్రాథమిక పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన ఎంఈవో

**చిన్నంబావి, జూన్ 8 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు 2026--27 విద్యా సంవత్సరానికి అవసరమైన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం జెడ్పీహెచ్ఎస్ పెద్దదగడలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) పీష్వా రాజేందర్‌రావు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం తదితర సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను పాఠశాలల ప్రతినిధులకు అందజేశారు.విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఎంఈవో సూచించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



# మానవత్వమే నిజమైన దైవత్వం

## - తల్లిదండ్రుల సేవలోనే హిందూ సంస్కృతి గొప్పతనం : గరికపాటి నరసింహారావు



**అడ్డాకుల, జూన్ 08 ( ప్రజా జ్యోతి ) :**

మానవత్వమే నిజమైన దైవత్వమని, తల్లిదండ్రులకు సేవ చేసే వారిపై దైవకరుణ ఎల్లప్పుడూ ఉంటుందని ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు పేర్కొన్నారు. అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సోమవారం ప్రసంగిస్తూ హిందూ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించారు. ఎవరైతే తల్లిదండ్రులను గౌరవిస్తూ సేవ చేస్తారో వారిలోనే నిజమైన దైవత్వం కనిపిస్తుందని అన్నారు. విదేశీయులు భారతీయ హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ ఆచరిస్తుంటే, మన దేశంలో కొందరు విదేశీ సంస్కృతిని అనుసరించడం ఆందోళన కలిగించే విషయమని వ్యాఖ్యానించారు. మన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, కుటుంబ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మానవత్వంతో జీవించడం, పెద్దలను గౌరవించడం, ధర్మాన్ని పాటించడం అసలైన హిందుత్వమని గరికపాటి నరసింహారావు పేర్కొన్నారు.

# నారాయణపేట జిల్లా దేశీ విత్తనాల పంపిణీ



**నారాయణపేట ప్రతినిధి జూన్ 08 (ప్రజా జ్యోతి)**

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్లో భాగంగా, కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో, గ్రామ భారతి మరియు సత్య దర్శనం ఫౌండేషన్ల సహకారంతో, సుభిక్ష అగ్రి ఫౌండేషన్, నారాయణపేట జిల్లా మండల వ్యవసాయ అధికారులు,అమాలిక , ఎఫ్పిఓ బిటిఎం ఫౌండేషన్ల సౌజన్యంతో దేశీ విత్తన పంపిణీ కార్యక్రమం ఈరోజు అనగా జూన్ 8,2026 నాడు మక్తల్ మండలంలో జక్లేరు గ్రామ సమీపాన పూర్ణిమ గో ఆధారిత వ్యవసాయ క్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో సుదర్శన్ ఏవో గణేష్ రెడ్డి డిఎం హెచ్ ఓ , జయ చంద్రమోహన్ , గ్రామ భారతి శివ కుమార్ సుధీర్ ,సుభిక్ష ఉమేష్ బిటిఎం సోఫి గారు, భారతీయ కిసాన్ సంగ్ కురుమయ్య , శ్యామ్ ,బాలకృష్ణ రెడ్డి అశోక్ , రవి ,ఉపేందర్ , సత్యనారాయణ గారు, కృషి సఖీలు మరియు జిల్లా పీకేఎస్ నాయకులు కాలేశ్వరం మహిపాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

నారాయణపేట ప్రతినిధి జూన్ 08 ప్రజా జ్యోతి

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో ఈనెల 14న నారాయణపేటలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరం సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. మోహాశిన్ ఏ ఆజం ఫౌండేషన్ మహబూబ్ నగర్ శాఖ శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న పట్టణంలోని గ్రీన్ వుడ్ స్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి కంటి శుక్లాల ఉచిత ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ తరపున అబ్దుల్ రహీం మునీర్ మహమ్మద్ సాజిద్ సద్రుద్దీన్ చాంద్ పాల్గొన్నారు..



# బడిబాట విజయవంతం చేయాలి

## – ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుపై డీఈఓ విజయకుమారి సమీక్ష

**మహబూబ్‌నగర్, జూన్ 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయ కుమారి మండల విద్యాధికారులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అన్ని మండలాల విద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, ఏఈపీసీలు, తల్లిదండ్రుల సహకారంతో పెద్ద ఎత్తున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కొత్త ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు, విద్యాశాఖలో కొనసాగుతున్న కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమం ద్వారా నమోదైన విద్యార్థుల చేరికల పురోగతి, విద్యార్థి-ఉపాధ్యాయుల నిష్పత్తి, 85 కొత్త ప్రీ-ప్రైమరీ పాఠశాలల ప్రారంభం, విద్యార్థుల ప్రమోషన్ కార్యక్రమాలు, మధ్యాహ్న భోజన పథకం బిల్లుల స్థితి, ఈకో క్లబ్ కార్యక్రమాలు, కేజీబీవీల నిర్వహణ తదితర అంశాలపై



చర్చించారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అవసరమైన సదుపాయాల కల్పన, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను తక్షణమే కూల్చివేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.
విద్యాశాఖకు మంచి పేరు తీసుకురావాలంటే అందరూ సమన్వయంతో పనిచేయాలని డీఈఓ విజయకుమారి కోరారు. ఈ సమావేశంలో ఏడీ అనురాధ, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ఏఎంఓ శ్రీనివాస్, జీఈసీవో అప్రాఖాద్రి, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, డీఎస్వో షంషీర్, అన్ని మండలాల విద్యాధికారులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ప్రీమియర్ విజేతలకు కప్పులు, నగదు బహుమతులు అందజేసిన మేయర్



**మహబూబ్‌నగర్, జూన్ 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన "ప్రెస్ క్లబ్ ప్రీమియర్ లీగ్ -- 2026" క్రికెట్ టోర్నమెంట్ సోమ వారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది. స్టేడియం మైదానంలో జరిగిన ముగింపు మరియు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత , డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మమత మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం వార్తలతో బిజీగా ఉంటూ మానసిక ఒత్తిడికి గురవుతుంటారని, ఇలాంటి క్రీడా పోటీలు వారికి ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన "ప్రెస్ క్లబ్ విన్నర్" జట్టుకు అభినందనలు తెలుపుతూ కప్పులు, ప్రైజ్



మనీని అందజేశారు.ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ విజయవంతం కావడంలో పాల్గొన్న ఎనిమిది జట్లు, ప్రెస్ క్లబ్ కార్యవర్గం, జర్నలిస్టు సభ్యులందరి సహకారం ఎంతో కీలకమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.టోర్నమెంట్ ప్రారంభోత్సవం, బహుమతుల కార్యక్రమాలకు హాజరైన జిల్లా ఎస్పీ దరావత్ జానకి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ సీఐ ఇజాజుద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా భోజన వసతి కల్పించిన పాలమూరు కోచింగ్ సెంటర్ యాజమాన్యం సంజీవ్ గౌడ్, ట్రోఫీలను అందజేసిన చెరుకుపల్లి రాజేశ్వర్, క్యాపులు అందించిన కార్పొరేటర్లు నరేష్, కిషోర్, ఫ్రూటీలు పంపిణీ చేసిన రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.క్రీడల నిర్వహణకు స్టేడియం మైదానం వినియోగానికి అనుమతి ఇచ్చిన డీఎస్‌డీఓ రాజశేఖర్ రెడ్డి, రెండు రోజులపాటు అంపైర్లుగా వ్యవహరించిన గిరి, రవి, రాజేష్, స్టేడియం నిర్వాహకులకు కూడా ప్రెస్ క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రఫీ వికెట్ కీపింగ్‌కు ప్రేక్షకుల ఫిదా

## – ఉత్కంఠభరితంగా సాగిన పీపీఎల్ మ్యాచ్‌లో వారియర్స్‌కు ఒక్క పరుగుతో విజయం

మహబూబ్‌నగర్, జూన్ 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేడియం గ్రౌండ్స్‌లో జరుగుతున్న ప్రెస్ క్లబ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల రెండో రోజు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో పాలమూరు ప్రెస్ క్లబ్ వారియర్స్, పాలమూరు బుల్డోజర్స్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.
మొదట బ్యాటింగ్ చేసిన బుల్డోజర్స్ జట్టు రెండు వికెట్లు కోల్పోయి 76 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం ఫీల్డింగ్‌లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచిన బుల్డోజర్స్ ఆటగాళ్లు ప్రత్యర్థి జట్టును తీవ్ర ఒత్తిడికి గురిచేశారు.

ముఖ్యంగా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ వికెట్ కీపర్‌గా అద్భుత ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన చురుకైన వికెట్ కీపింగ్, కట్టుదిట్టమైన ఫీల్డింగ్‌తో వారియర్స్ బ్యాట్స్‌మెన్‌ను పరుగులు చేయకుండా అడ్డుకున్నారు. మ్యాచ్ మొత్తం ఉత్కంఠభరితంగా సాగగా, ఒక దశలో బుల్డోజర్స్ విజయం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.
అయితే చివరి నిమిషాల్లో ఉత్కంఠ తారాస్థాయికి చేరగా, కేవలం ఒకే ఒక్క పరుగుతో పాలమూరు ప్రెస్ క్లబ్ వారియర్స్ విజయం సాధించింది. మహమ్మద్ రఫీ పోరాట పటిమ, వికెట్ కీపింగ్ నైపుణ్యం మ్యాచ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి




**నారాయణపేట ప్రతినిధి జూన్ 8 (ప్రజా జ్యోతి)**
పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా అటవీశాఖ అధికారి సత్యనారాయణ, లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ వెంకట్రాముల గౌడ్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి ప్రజలకు తెలిపారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజులు కార్యాచరణలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామాల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు గ్రామ యువకులు పాల్గొన్నారు

# నర్వ శివాలయములో మంత్రి వాకిటి శ్రీహరి పేరిట శివ పూజలు, అన్నదాన కార్యక్రమం



**నర్వ జూన్ 9 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బియ్యం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మంత్రి పదవి చేపట్టి ఒక సంవత్సర కాలం నేటికి గడిచింది కాబట్టి ఇకముందు ఇలాగే సజావుగా జరగాలని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి బాటలో పయనించాలని కోరుతూ శివాలయములో ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఈ పూజ, అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, పాల్గొని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఆయాల నియామకాలు

**మహబూబ్‌నగర్, జూన్ 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ అర్బన్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ఆయాల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంగోత్ లక్ష్మణ్ సింగ్ తెలిపారు. చిన్నారుల సంరక్షణ, పరిశుభ్రత, విద్యా కార్యక్రమాల నిర్వహణలో ఆయాల సేవలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌తో పాటు స్పెషల్ డిప్లొమా చేసిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 9 నుంచి జూన్ 12, 2026 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని ఈ క్రింది ఎంపిక చేసిన పాఠశాలల్లో నియామకాలు చేపట్టనున్నారు.
1. జీపీఎస్ వెంకటేశ్వర కాలనీ2. జీపీఎస్ పోలీస్ లైన్3. జీపీఎస్ టీడీ గుట్ట
4. ఎంపీపీఎస్ ఎనుగొండ5. ఎంపీపీఎస్ బోయపల్లి
6. జీపీఎస్ హబీబ్‌నగర్ (యూఎం)
7. జీపీఎస్ ఎస్ఎస్ గుట్ట (యూఎం)

అభ్యర్థులు తమ దరఖాస్తులను మహబూబ్‌నగర్ అర్బన్ మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు సూచించారు.

# టీఆర్పీ నారాయణపేట జిల్లా సారథిగా ఉద్యమ వీరుడు మడివాలా కృష్ణ

**- కార్యకర్తే మా ప్రాణం.. ప్రతి గ్రామంలో తిరుగులేని అజేయ శక్తిగా ఎదుగుతాం.!**

**- గ్రామ గ్రామాన టీఆర్పీ విప్లవ కమిటీలు ఏర్పాటు చేస్తా..**

నారాయణపేట ప్రతినిధి జూన్ 08 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాజ్యాధికార పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ మడివాలా కృష్ణ గారు నియమితులయ్యారు పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో కృష్ణ బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, శ్రీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి ఆదేశాల మేరకు.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వేములవాడ మదన్ మోహన్ చారి చేతుల మీదుగా మడివాలా కృష్ణకు నియామక పత్రం అందజేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం నారాయణపేట జిల్లా నూతన సారథి శ్రీ మడివాలా కృష్ణ గారు మాట్లాడుతూ..బీసీ హక్కుల సాధనకు నాపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన ప్రజా నాయకుడు పార్టీ చీఫ్ తీన్మార్ మల్లన్న గారికి, వేములవాడ మదన్ మోహన్ చారి గారికి మరియు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గల్లీ నుండి జిల్లా దాకా.. గులాంగిరీకి చరమగీతం పాడుతాం.నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం, మండలం,



గ్రామంలో తిరుగులేని విధంగా కమిటీలను నిర్మించి, పార్టీని అజేయ శక్తిగా మారుస్తామని తెలియచేశారు.వెనుకబడిన వర్గాల రాజ్యాధికారం కోసం జిల్లాలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.జూలై 5న భువనగిరిలో జరిగే రాజ్యాధికార సమరభేరి సభకు నారాయణపేట జిల్లా నలుమూలల నుండి ప్రజలను వేలాదిగా తరలించి సభను దిగ్విజయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మీదింటి శివవీర్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు మున్నూరు జైపాల్ రెడ్డి, పార్టీ కో ఆర్డినేటర్ లింగం యాదవ్ ,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు నజీర్, పాల్గొన్నారు

# పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు



**నారాయణపేట ప్రతినిధి జూన్ 08 (ప్రజా జ్యోతి)**

పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని, ఒకవేళ నిప్పు పెడితే రూ.5000 నుంచి 25 వేల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట అవశేషాలను కాల్చ వద్దు - ప్రకృతిని కాపాడండి అంటూ రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను ప్రజావాణి హాల్ లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వ్యవసాయ శాఖ ఏవోలు, ఏ ఈ వో లు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను రైతులకు క్లుప్తంగా వివరించాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, డీఆర్డీవో వెంకట్ రాములు, డీ ఈ వో గోవింద రాజులు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డీ పీ ఆర్ వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట ఉన్న పిల్లలను బడికి పంపాలి

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి**

నారాయణపేట ప్రతినిధి జూన్ 08 (ప్రజా జ్యోతి)

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం భాగంగాతేదీ 8. 6 .2026 సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి మరియు ఉపాధ్యాయ బృందం అప్పిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించినారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించారు. 6-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, ఒక్కరూ బడి బయట ఉండవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ

పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అన్నీ ఉచితం. బడి మానేసిన పిల్లలకు ప్రత్యేక బ్రిడ్జి కోర్సు కూడా ఉంది. కావున




తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా బడికి పంపాలి" అని కోరారు. ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాలైన వసతులను కలిగి ఉంటాయని వాటిని తల్లిదండ్రులు. సద్వినియోగం చేసుకోవాలని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ రఘురాంరెడ్డి ప్రతాప్ నిర్మల శశిరేఖ మరియు గ్రామంలోని తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# పెద్దమారూర్,గ్రామంలో ఇంటింటికీ బడిబాట ప్రచారం

**-ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రుల దృష్టి**

**-బడిబాటతో విద్యార్థుల నమోదు పెంపునకు ఉపాధ్యాయుల కృషి**

**చిన్నంబావి,జూన్ 08 (ప్రజాజ్యోతి)**

2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో హెచ్ఎం, లు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని పెద్ద మారుర్ గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల నమోదు కోసం ప్రత్యేక ప్రచారం చేపడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమణమ్మ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అలివేలు, మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధనతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ, సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, విశాలమైన ఆటస్థలాలు, ఆధునిక వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్నాయని చెప్పారు. మేధావులు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తమ పిల్లలను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని హెచ్ఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్, రత్నయ్య,శ్యామల, యాదయ్య,హాషీనా ,శివలీల, లక్ష్మయ్య,బీమయ్య, తదితరులు పాల్గొని బడిబాట ప్రచారాన్ని విజయవంతం చేస్తున్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఇంటింటికీ బడిబాట ప్రచారం ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రుల దృష్టి ఉపాధ్యాయులు తెలిపారు.



# వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

## ఎంపీడీవో శ్రీనివాసరావు సర్పంచ్ దొడ్ల కవిత.




వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.99 రోజులు ప్రణాళిక ముగింపు సందర్భంగా గోపాల్ దీన్నే గ్రామంలో రైతు వేదిక దగ్గర స్పెషల్ గ్రామ సభ సర్పంచ్ దొడ్ల కవిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ శ్రీనివాస్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని,చెత్తను నాలుగు రకాలుగా విడదీసి చెత్త ట్రాక్టర్ లో వేయాలని, మురుగు నీరు ఇంటి దగ్గరలో నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రకంగా లేకపోతే అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు కల్పిస్తుంది వాటిని సద్వినిగం చేసుకోవాలని వారు కోరారు. వానాకాలంలో కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, వర్షం వస్తే ఇల్లు కూలిపోయే అవకాశం ఉంటే ప్రభుత్వ అధికారులకు తెలియచేయాలని, వివిధ జాగ్రత్తలు తీసుకోవాలని వారు చెప్పారు.ఈ సందర్భంగా దొడ్ల కవిత మాట్లాడుతూ ప్రతి ఇంటిదగ్గర ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని, మురుక్కు నీరు రోడ్ల వైపు వెళ్లకుండా చూడాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పింఛన్లు ఇతర సంక్షేమ పథకాలు వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ గ్రామసభలో ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ దొడ్ల కవిత, ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామ కార్యదర్శి కర్ణాకర్, ఏ ఎస్ ఐ వెంకట్ రెడ్డి, లైన్మెన్ నరేష్, హెచ్ఎం శ్రీనివాసులు, ఏఈఓ నరేష్, టి ఏ గంగాధర్, సి సి కాశీనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ కురుమయ్య, నరేష్, లలితమ్మ, చంద్రయ్య , మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామ రైతులు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

**-బ్లాక్ స్పాట్ల వద్ద తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలి**
**-రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**
**-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**
**ప్రమాదాలు జరుగకముందే చర్యలు చేపట్టాలి**
**-జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**



నాగర్ కర్నూల్ : జూన్ 08 (ప్రజా జ్యోతి)

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్తో కలిసి కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ,రాష్ట్ర రహదారులతో పాటు ప్రధాన రోడ్లపై తరచూ ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి బ్లాక్ స్పాట్లుగా ప్రకటించడం జరిగిందని ప్రమాదాల తీవ్రత,వాటి కారణాలను విశ్లేషించి ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు,భద్రతా చర్యలను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని ప్రమాదకర మలుపులు,కూడళ్లు,వంతెనల సమీప ప్రాంతాలు, వెడల్పు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని రోడ్డు వినియోగదారులకు ముందస్తు హెచ్చరికలు కనిపించేలా సూచికలు, రిఫ్లెక్టివ్ సైన్‌బోర్డులు,నిర్దేశక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అధిక వేగమే ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్న నేపథ్యంలో అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు,రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని,ప్రమాదకర మలుపుల ప్రతిబింబించే హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు.రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలని,పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయాలని ఆర్ అండ్ బి, నేషనల్ హైవే సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారుపాఠశాలలు,కళాశాలలు,మార్కెట్ ప్రాంతాలు,గ్రామాల సమీపంలో పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్‌లు,రక్షణ కంచెలు,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

ప్రమాదాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది ఒకే శాఖ బాధ్యత కాదని, రవాణా శాఖ, రోడ్లు-భవనాల శాఖ,పంచాయతీ రాజ్,పోలీస్, రెవెన్యూ శాఖలతో పాటు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని,మద్యం సేవించి వాహనాలు నడపడం,అధిక వేగంతో ప్రయాణించడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించేలా ప్రచారం చేపట్టాలని ముఖ్యంగా యువత,విద్యార్థులు, వాణిజ్య వాహనాల డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేవిధంగా పోలీస్ శాఖ వివిధ శాఖలతో కలిసి పనిచేస్తోందన్నారు.కల్వకుర్తి-హైదరాబాద్,హైదరాబాద్-శ్రీశైలం,బిజినపల్లి-మహబూబ్‌నగర్,తిమ్మాజిపేట రహదారులపై ఉన్న ప్రమాదకర ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న భద్రతా పనులను అత్యవసరంగా పూర్తిచేసి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,గుర్తించిన ప్రతి బ్లాక్ స్పాట్ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, భద్రతా చర్యలు,ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,ఆర్డీవోలు,తహసీల్దార్లు,పోలీస్ అధికారులు,రోడ్లు-భవనాలు,పంచాయతీరాజ్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

**లాంగ్ పెండింగ్ కేసులను క్లియర్ చేయాలి**
**డిసి ఆర్ బి డీఎస్పీ మహేష్**
**డీఎస్పీ నల్లపు లింగయ్య.**

నారాయణపేట ప్రతినిధి జూన్ 08 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నేడు డీఎస్పీ లు మహేష్, లింగయ్య ఆధ్వర్యంలో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో లాంగ్ పెండింగ్ కేసులు వెంటనే క్లియర్ చేయాలని, కేసుల దర్యాప్తు నాణ్యత, నేరాల నియంత్రణ పై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలి అని తెలిపారు.

ఈ సందర్భంగా డీఎస్పీ లు మాట్లాడుతూ... ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు, అవి నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని సూచించారు. దొంగతనల కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి లాంగ్ పెండింగ్ కేసులలోని నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. విలేజ్ పోలీసు అధికారులు గ్రామలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాల పై అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లా పోలీస్ వ్యవస్థ పటిష్టతపై దృష్టి సారించాలనీ, ప్రతి అధికారి తాను బాధ్యత వహిస్తున్న ప్రాంతంలో నేరాలు జరగకుండా కృషి చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో సి ఐ లు భగవంత్ రెడ్డి, సైదులు ఎస్సైలు వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి ఎస్ఎం నవీద్, రాజు, అశోక్ బాబు, రాజు, బాలరాజు, రమేష్, రాము, రాజశేఖర్, రమేష్, పురుషోత్తం, నరేష్, సునీత, సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.
26



## ఆదివాసీలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**-డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య**



నాగర్-కర్నూల్ : 08 జూన్ (ప్రజా జ్యోతి)

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో సోమవారం కొల్లాపూర్ మండలం అమరగిరిలో నిర్వహించిన లీగల్ అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ శ్రీరామ్ ఆర్య హాజరై ఆదివాసీ హక్కుల గురించి చెంచులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను తెలుసుకుని వారికి అందుతున్న వైద్యం,విద్య సదుపాయాలు తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.చిన్నారులు బాగా చదివి జీవితం లో గొప్పగా ఎదగాలని అన్నారు.ఎవరైనా కేసులు ఉండి లాయర్ ను నియమించుకునే స్థితి లేని వారికి సంస్థ తరుపున ఉచిత న్యాయవాదిని నియమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఆదివాసీ హక్కుల సంఘం సభ్యులు,సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,చెంచులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 26 ఫిర్యాదులు

నారాయణపేట ప్రతినిధి జూన్ 08 (ప్రజా జ్యోతి)



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 26 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.